క్లుప్తంగా

క్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శం



ఈస్టర్ వేడుకల్లో కేక్‌కట్ చేస్తున్న మామిళ్లపలి జయప్రకాష్

ఏలూరు (టూటౌన్): ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శమని వైఎస్సార్ సీపీ ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి మామిళ్ల పల్లి జయప్రకాష్(జేపీ) అన్నారు. వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఏలూరు నగర అధ్యక్షులు ప్రత్తి పాటి తంబి ఆధ్వర్యంలో శాంతినగర్‌లో నిర్వ హించిన ఈస్టర్ వేడుకల్లో జేపీ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు లోకంలోని ప్రజల కోసం తన ప్రాణాలను బలిదానంగా అర్పించి మూడో రోజు తిరిగి లేచారని వివరించారు. కార్యక్ర మంలో ఏలూరు నగర అధ్యక్షుడు గుడిదేశి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి మున్నుల జాన్ గురునాథ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నెరుసు చిరంజీవి, నగర బీసీ సెల్ అధ్యక్షుడు కిలాడి దుర్గారావు పాల్గొన్నారు.

నేడు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్

ఏలూరు (టూటౌన్): అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వ్యాన్స్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతుండగానే భారతదే శానికి విచ్చేస్తున్న సందర్భంగా వ్యాన్స్ గో బ్యాక్.. భారతదేశం అమ్మకానికి లేదు అనే నినాదంతో సోమవారం అఖిల భారత కిసాన్ సభ దేశవ్యాప్త పిలుపు మేరకు నిరసన కార్యక్ర మాలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆది వారం ఏలూరు అన్నే భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి కె.శ్రీని వాస్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి, వ్యవసాయ ఉత్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సంబంధించిన సుం కాలు, సుంకాలయేతర అడ్డంకులను తగ్గించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారన్నారు. ఈ సందర్భంగా వ్యాన్స్ తిరిగి వెళ్లు..! భారత దేశం అమ్మకానికి లేదు!₹ అనే నినాదంతో జరుగుతున్న నిరసన కార్యక్రమాలను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు.

సరికొత్త పవర్

- పవర్‌పేట రైల్వే స్టేషన్‌కు కొత్త హంగులు
- ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణం వేగవంతం
- సంతోషం వ్యక్తం చేస్తున్న స్థానికులు

ఏలూరు (టూటౌన్): ఏలూరుకు తొలి రైల్వే స్టేషన్.. గతంలో బ్రిటీష్ పాలకుల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు... కాల క్రమంలో స్టేషన్ ప్రాభవం కోల్పోతుందనే సమయంలో రైల్వే ఉన్నతాధికారులు స్టేషన్ అభివృద్ధికి ఉపక్రమిం చారు. దీంతో ఇప్పటి వరకు అభివృద్ధి విషయంలో వెనుకంజలో ఉన్న పవరుపేట రైల్వే స్టేషన్‌కు త్వరలో మహార్దశ రానుంది. ప్రయాణీకుల సౌక ర్యార్థం రైల్వే స్టేషన్ లోపల ఫుట్‌పాత్ వంతెన నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. దీంతో పాటు మరుగుదొడ్లు,వాటర్ ట్యాప్‌లు,ఫ్లోరింగ్ వం టి సౌకర్యాలను కల్పించేందుకు రైల్వే ఉన్నతా ధికారులు రంగం సిద్ధం చేశారు. దీనిపట్ల ఏలూరు నగర వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ చిన్ననాటి నుండి తెలిసిన రైల్వే స్టేషన్ కనుమరుగు అయిపోతుందేమో? అనే సమయంలో దీనికి కొత్త హంగులు అద్దుతుండడంతో ఆనంద పడుతు న్నారు.

వివిధ పనులకు రూ. 21 కోట్లు విడుదల

ఏలూరు రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఇప్పటికే అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రైల్వే శాఖ రూ.21.10 కోట్లు నిధులు కేటాయించింది. జిల్లా కేంద్రమైన ఏలూరు రైల్వే స్టేషన్‌ను సైతం ఉన్నత శ్రేణి రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలనే సంకల్పం తో పనులను వేగవంతంగా చేస్తున్నారు. ఈ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. దీనిలో భాగం గానే ఏలూరులోని పవరుపేట రైల్వే స్టేషన్‌ను అభి వృద్ధి చేయడం ప్రారంభించారు.

చురుగ్గా ఫుట్‌పాత్ నిర్మాణం

వందేళ్లకు పైగా చరిత్ర కలిగి..బ్రిటీష్ పాలకుల హయాంలో ఏలూరు పట్టణంలో తొలిసారిగా పవర్‌పేట రైల్వే స్టేషన్ ఏర్పాటు చేశారు. కాలక్రమేణా ఈ స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగకపోవడంతో పాటు గతంలో మాదిరిగా పాస్ట్ ప్యాసింజర్ రైళ్లు లేకపోవడం , ప్యాసింజర్ రైళ్లు సైతం తక్కువగా ఉండడంతో ఈ స్టేషన్ వృద్ధి డోలాయమానంలో పడింది. అయితే తాజాగా అమృత్ భారత్ స్టేషన్ అభివృద్ధిలో భాగంగా పవరుపేట స్టేషన్‌లో కొత్తగా ఫుట్‌పాత్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఏలూరు శ్రీనివాసథియేటర్ సమీపంలోని అండర్ పాస్ బ్రిడ్జి వైపు నుండి పవరుపేట స్టేషన్‌కు వచ్చే మార్గంలో దీన్ని నిర్మిస్తున్నారు. ఫుట్‌పాత్ బ్రిడ్జిపై నుం చి ప్రయాణీకులు నేరుగా రోడ్డు మీదకు వెళ్ళే వెసులు బాటు సైతం ఉండటంతో ఈ బ్రిడ్జి ప్రయాణీకులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది.



నిర్మాణంలో ఉన్న ఫుట్‌పాత్ వంతెన



ఏలూరు పవరుపేట రైల్వే స్టేషన్

ఏళ్లుగా విడదీయరాని బంధం

పవరుపేట రైల్వే స్టేషన్‌తో నగరవాసులకు విడదీ యరాని బంధం ఉంది. ఈ స్టేషన్ సరిగ్గా ఏలూరు నగరానికి మధ్యగా ఉండడంతో పాటు స్టేషన్‌లో దిగి నడిచి తమ ఇండ్లకు వెళ్లే వెసులు బాటు ఉం డటం, అర్ధరాత్రి దిగినా ఎలాంటి భయభ్రాంతులు లేకుండా ఇళ్లకు వెళ్లే అవకాశం ఉండటంతో సాధా రణ ప్రయాణీకులు గతంలో ఈ స్టేషన్‌ను ఎక్కు వగా వినియోగించే వారు. వందేళ్ల క్రితం బ్రిటీష్ వాళ్ల హయాంలో దీన్ని నిర్మించారు. స్వాతంత్ర్యం అనంతరం నగరవాసుల అవసరాలు పెరగడం, రవాణా, ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేందుకు వీలుగా ఏలూరుకు తూర్పువైపున విశాలంగా ఏలూరు మెయిన్ స్టేషన్‌ను నిర్మించారు. దీంతో ఏలూరు పవరుపేట స్టేషన్ వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. తాజాగా దీన్ని అభివృద్ధి చేస్తుండడంతో మళ్ళీ ఈ స్టేషన్‌కు గత వైభవం వచ్చే అవకాశం ఉం దని ప్రజలు భావిస్తున్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలి



ఏలూరు పవరుపేట రైల్వే స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయాలి. ప్రస్తుతం కొన్ని రైళ్లు మాత్రమే ఈ స్టేషన్‌లో నిలుపుదల చేస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల చేయడం వల్ల ఏలూరు నగరవాసులు ఊరికి చివరగా ఉన్న మెయిన్ స్టేష న్‌కు వెళ్లే శ్రమ తప్పుతుంది.ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా అందుబా టులో ఉంటుంది.– **నాగం శివ,మాజీ డీయూఆర్‌సీసీ సభ్యులు,ఏలూరు**

ప్రయాణికులకు ఉపయోగకరంగా ఫుట్‌పాత్ బ్రిడ్జి



పవరుపేట రైల్వేస్టేషన్ సమీపంలోని గేటు ద్వారా నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఒకరకంగా ఏలూరు వన్‌టౌన్, టూటౌన్‌ను కలిపే మార్గం ఈ గేటుద్వారానే ఉంది. పవరుపేట స్టేషన్‌లో ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణం చేయడం ద్వారా ప్రయాణీ కులకు ట్రాఫిక్ సమస్య ఉండదు. ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్‌లో అభివృద్ధి పనులు చేపట్టాం. – **ఎస్వీ రమేష్,రైల్వేస్టేషన్ మేనేజర్, ఏలూరు**

నేత్ర సమస్యలపై అప్రమత్తత అవసరం



నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న యోగానంద నేత్రవైద్యశాల బృందం సభ్యులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): శరీరంలోని అతిముఖ్యమైన అవయవమైన నేత్రాలకు వచ్చే సమస్యలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వేమగిరికి చెందిన పరమహంస యోగానంద నేత్రవైద్య శాల వైద్యులు సూచించారు. ఆదివారం స్థానిక రామకోటి ప్రాంగణం లో మానేపల్లి రామారావు ఆధ్వర్యంలో పరమహంస యోగానంద నేత్ర వైద్యశాల బృందం, ఉషా గ్రూప్ సంస్థల అధినేత ఉషా బాలకృష్ణ సహకారంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది అంధులు చూపులేక ప్రపంచాన్ని చూసే అదృష్టం లేక విలవిల్లాడిపోతున్నారన్నారు. చూపు ఉన్నవారు మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ అశ్రద్ధ చేయవద్దని, కం టికి ఏ చిన్న సమస్య వచ్చినా వెంట వైద్యులను సం ప్రదించి చికిత్స పొంది కంటి చూపును కాపా డుకోవాలని హితవు పలికారు. ఈ శిబిరంలో 186 మంది పాల్గొనగా వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహిం చి 25 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తిం చారు. గుర్తించిన వారికి శస్త్రచికిత్స నిమిత్తం నేత్రవైద్య శాలకు తీసుకువెళ్లారు. అలాగే అవసరమైన 36 మం దికి కళ్లజోళ్లు సబ్సిడీ ధరకు పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రతి నెలా మూడవ ఆదివారం గత 12 సంవత్సరాలుగా జరుగుతోందని, నేత్ర సమస్యలు ఉన్న వారు శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరానికి హాజరైన వారికి పిల్లి పండరి నాథ్, బొలిశెట్టి సురేష్ కుమార్ సేవలు అందించారు.

కృష్ణకుమారి సేవలు అజరామరం



భాష్యం కృష్ణకుమారిని సన్మానిస్తున్న అతిథులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉపాధ్యాయ వృత్తిలో అం కిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందిన శ్రీభాష్యం రామకృష్ణకుమారి సేవలు అజరామ రమని ఏలూరు ఉప విద్యాశాఖ అధికారి రవి ప్రకాష్ అన్నారు. నగరంలోని ఇందిరా కాలనీ ఎంపీయూపీ స్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ (ఆంగ్లం)గా పని చేస్తూ ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న సం దర్భంగా ముందస్తుగా ఆదివారం స్థానిక వెంకట రామ కల్యాణ మండపంలో రామకృష్ణ కుమారికి పదవీ విరమణ వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న పలురువు మాట్లాడుతూ 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృ త్తిని ఎంతో నిబద్ధతతో, అంకితభావంతో నిర్వహిం చి ఎంతోమంది విద్యార్థులను అత్యుత్తమ పౌరు లుగా తీర్చిదిద్దడంలో రామకృష్ణ కుమారి విజ యవంతమయ్యారని వివరించారు. 1997లో సెకం డరీ గ్రేడ్ ఉపాధ్యాయినిగా ఉద్యోగంలో చేరి స్కూల్ అసిస్టెంట్ ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పదోన్నతి పొంది 28 సంవత్సరాలుగా పని చేసిన ప్రతి చోట విద్యార్థు లతో మమేకమై విద్యాభివృద్ధికి పాటు పడ్డారని రామకృష్ణ సేవలను కొనియాడారు. ఏలూరు మం డల విద్యాశాఖ అధికారి 2 డీవీ రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెంటపాడు మండల విద్యాశాఖ అధికారి-2 తాళ్లూరి వెంకట రామకృష్ణ, ఏపీటీఎఫ్ అకడమిక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుగ్గు లోతు కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వి.మురళీకృష్ణ, జి.ప్రసాదరావు, ఆప్కోస్ నాయకులు రాజ్ కుమార్, టి. శ్రీనివాసరావు, భరణి తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలు కూల్చడమేనా..కూటమి ప్రభుత్వ అభివృద్ధి?

ఏలూరు (టూటౌన్): పేదల గుడిసెలు కూల్చడమేనా కూటమి ప్రభుత్వం అభివృద్ధి అంటే అని సీపీఎం ఏలూరు జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరులో పేదల గుడిసెలు కూల్చివేతను ఆ పార్టీ జిల్లా కార్య దర్శి ఎ. రవి ఆదివారం ఒక ప్రకటనలో ఖండిం చారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ఉండి నియోజకవర్గంలో ఇప్పటికే కాళ్ల, ఉండి, ఆకివీడు మండలాల్లో పేదల గుడిసెలు కూల్చారని, ఆంధ్రప్ర దేశ్లో బుల్డోజర్ రాజ్యాన్ని తీసుకువస్తున్నారని మండి పడ్డారు. తక్షణం కూటమి ప్రభుత్వం పేదల పట్ల చిత్త శుద్ధి ఉంటే ఈ చర్యలకు ముగింపు పలకాలని డిమాండ్ చేశబూరు. కూల్చివేతకు కారకుడైన డిప్యూటీ స్పీకర్‌ను అధికారులు, పోలీసులు పేదలకు క్షమాపణ చెప్పాలని రవి డిమాండ్ చేశారు.

మానవాళికి ఉత్కృష్ట సందేశమిచ్చిన క్రీస్తు పునరుత్థానం





బిషప్ జయరావుకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ ఏలూరు నియోజకవర్గ నాయకులు, అమీనాపేట లూథరన్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏసుక్రీస్తు పునరుత్థానం సమస్త మానవాళికి సందేశమిచ్చిందని ఏలూరు పీఠాధిపతి బిషప్ జయరావు పొలిమేర అన్నారు. ఈస్టర్ పర్వదినం సందర్భంగా వైఎస్సార్ సీపీ ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మమిళ్ళపల్లి జయ ప్రకాష్ నేతృత్వంలో పార్టీ నాయకులు పలువురు స్థానిక బిషప్ హౌస్‌లో ఆదివారం బిషప్ జయరా వును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా బిషప్ జయరావు మాట్లాడుతూ ఈస్టర్ పండుగ ప్రేమ, త్యాగాలకు వేదికగా నిలుస్తుందని, ప్రజల కోసం త్యాగాలు చేయాలనే సందేశమందిస్తుంద న్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఏలూరు నగర అధ్యక్షుడు గుడిదేశి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్‌బాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నెరుసు చిరంజీవులు, జిల్లా అధికార ప్రతినిధి మున్నుల జాన్ గుర్నాథ్, సీనియర్ నాయకులు ఘంటా మోహన్ రావు, నగర క్రిస్టియన్ విభాగ అధ్యక్షుడు జేవీఆర్ మాస్టర్, నగర లీగల్ సెల్ అధ్యక్షులు పత్తిపాటి తంబి, నగర బీసీ సెల్ అధ్యక్షుడు కిలాడి దుర్గారావు, నగర మహిళా అధ్యక్షురాలు జిజ్జువరపు విజయ నిర్మల, జక్కుల బెనర్జీ, మట్టా రాజు, కనకళ్ల రాజు, కొండేటి చిన్ని, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్

ప్రేమ, సేవా భావం కలిగి ఉండాలి

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, ప్రేమ, సేవా భావం కలిగి ఉండాలని నగరంలోని అమలోద్భవి కథీడ్రల్ గురువు ఫాదర్ ఇంజమాల మైఖేల్ సూచించారు. ఆదివారం స్థానిక అమలోద్భవి కథీడ్రల్‌లో ఈస్టర్ పర్వదినం సంద ర్భంగా ఫాదర్ మైఖేల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సమాజంలో సామరస్య స్ఫూర్తిని పెంపొందించుకుంటూ క్రీస్తు ప్రభువు, పవిత్రమైన ఆలోచనలను స్మరించుకోవాలన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమ గుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమన్నారు. దీనితో పాటు నగరంలోని అమీనాపేట లూథరన్ చర్చి, ఐసీఎం, ఆర్‌సీఎం, సీఎస్ఐ, సాల్వేషన్ ఆర్మీ, పలు క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నగ రంలోని అమీనాపేట, వంగాయగూడెం, శాంతి నగర్, సత్రంపాడు, ఇజ్రాయేలు పేట, ఫిల్‌హౌస్ పేట, అరుంధతీ పేట, గొల్లాయగూడెం, వైఎస్ఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా కార్యక్ర మాల్లో చర్చిల పాస్టర్లు,, మత కన్యలు, విశ్వాసులు పాల్గొన్నారు. తెల్లవారుజామున విశ్వాసులు తమ పితృదేవతల సమాధుల వద్దకు చేరుకుని ప్రార్థ నలు చేసి నివాళులర్పించారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	06-08
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	64
వంకాయలు (కాంతులు)	2	బీన్లచిక్కుడు	70
వంకాయలు (తెలుపు)	26	చామదుంపలు	64
బెండకాయలు	28	ములక్కాడలు	08, 10
పచ్చిమిర్చి	38	కంద	76
కాకర కాయలు	30	బీట్‌రూట్	30
బీరకాయలు	30	కీరా దోస	36
బీరకాయలు (పందిరి)	38	ఫ్రెంచ్‌బీన్స్	80
క్యాబేజీ	18	అల్లం	60
క్యారెట్	34	కొత్తిమీర (కట్ట)	20
దొండకాయలు	20	పాలకూర	12
బంగాళదుంపలు	32	తోటకూర	10
ఉల్లిపాయలు	24	చుక్కకూర	12
గోరుచిక్కుడు	36	గోంగూర	07-10
దోసకాయలు	20	పుదీనా	05
ఆనబకాయ (1)	20	క్యాప్సికమ్	60
పొట్లకాయ(1)	20-25	చిలకడదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ (ఇంద్ర)	21.00	12
ఏలూరు - జీడిమెట్ల (ఈసీఐఎల్) (ఇంద్ర)	21.30	31
ఏలూరు -బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	32
ఏలూరు - బీహెచ్ఈఎల్ (స్టార్ లైనర్ నాన్ఏసీ స్లీపర్)	22.30	10
ఏలూరు - తిరుపతి (ఇంద్ర)	19.00	రద్దు

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	12
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.15	4822	15
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	16
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	06
ఏలూరు - బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	21
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	19
ఏలూరు - తిరుపతి	16.00	4830	31

బీకేఎంయూ ఆధ్వర్యంలో పాదయాత్ర



పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని కోరుతూ సోమవారం, మంగ ళవారాల్లో అనంతపురం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు బీకేఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంక టేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. స్థానిక స్ఫూర్తి భవనంలో కార్యక్రమానికి సం బంధించిన కరపత్రాలను వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ పథకాన్ని నీరు గారు స్తున్నారని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి పేదవాడికి సంవత్సరానికి 200 పని దినాలు పనులు కల్పించి రోజు కూలీ రూ. 700 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొట్టేలు పెంటయ్య, బుగ్గల ప్రభాకర్, అరిగెల యోహాన్ ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఎ.అప్పలరాజు, పుప్పాల కన్న బాబు, కె.జగన్ తదితరులు పాల్గొన్నారు.

తంగెళ్లమూడిలో ట్రా'ఫికర్'



తంగెళ్లమూడిలో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వాహన రద్దీ వల్ల తరచూ ట్రాఫిక్ జామ్ అవుతూ ఉం టుంది. అందులో ఆదివారం అయితే తంగెళ్లమూడి వంతెన దాటాలంటే పద్మవ్యూహం ఛేదించినట్లే అవుతుం దని ప్రయాణికులు వాపోతున్నారు. ముఖ్యంగా ఎండలో తమ బాధలు వర్ణనాతీతమని వాపోతున్నారు. అయినా ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సిబ్బంది కనిపించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – సాక్షి ఫొటో గ్రాఫర్, ఏలూరు

మత్తు వదలరా..?



మద్యం ఎక్కువై గోడపట్టుకుని నించున్న వ్యక్తి

కూటమి ప్రభుత్వం వచ్చాక పాలు అయినా దొరకవోమేగాని మద్యం అయితే ఎక్కడబడితే అక్కడ దొరుకుతుంది. ప్రతి కిల్లీ కొట్టు ఒక మద్యం దుకాణమే అన్నట్టు పరిస్థితి ఉంది. మందుబాబులు పరిమితికి మంచి తాగి రోడ్లపై, మద్యం దుకాణం వద్ద పడిపోతున్నారు. కొంత మం దైతే ఇంటికి వెళ్లలేని పరిస్థితిలో గోడలు పట్టుకుని వెళ్తున్నారు. రోడ్లపై లేవలేని పరిస్థి తుల్లో మద్యం దుకాణాల వద్ద తాగి పడిపో యిన దృశ్యాలు షరామామూలుగా కనిపిస్తు న్నాయి. ఏలూరు నగరంలో మందు బాబుల హల్‌చల్ ఫోటోలు ఇవి.

– సాక్షి ఫొటో గ్రాఫర్, ఏలూరు



అశోక్‌నగర్‌లో లేవలేని పరిస్థితిలో ఓ వ్యక్తి



తాగి పడిపోయిన ఓ వ్యక్తి



కిళ్లీ కొట్టు వద్ద మద్యం సేవిస్తున్న వ్యక్తి



పత్తేబాదలో వైన్‌షాప్ వద్ద తాగిపడిపోయిన వ్యక్తి

బ్రాహ్మణులకు నిత్యావసరాల అందజేత



బ్రాహ్మణులకు నిత్యావసరాలను అందిస్తున్న దృశ్యం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చిం తనతో పాటు సమాజానికి సేవ చేయాలని భగవాన్ శ్రీ సత్య సాయిబాబా బోధించారని సత్యసాయి సేవా సంస్థల ఏలూరు జిల్లా అధ్యక్షుడు కానుమిల్లి శశిశేఖర రావు అన్నారు. శ్రీ సత్యసాయి జయంతి కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని 60 గ్రామాల్లో ఓం శ్రీ సత్య సాయి నామ అనే మంత్రాన్ని జిల్లా అంతటా 49 రోజులు పాటు (1176 గంటలు) నిర్విరామంగా సప్త సప్తాహ నామ యజ్ఞం నిర్వహించామన్నారు. ఈ సం దర్భంగా జిల్లా అంతటా సుమారు 200 మంది బ్రాహ్మణులకు రూ. 2 లక్షల విలువైన నూతన వ స్త్రాలు, స్వయం పాకం నిమిత్తం నిత్యావసరాలను ఆదివారం స్థానిక రామకృష్ణాపురంలోని శ్రీ సత్య సాయి సేవాసమితిలో నిర్వహించిన కార్యక్రమంలో అందించారు. కార్యక్రమంలో సేవా సంస్థల రాష్ట్ర ఆధ్యాత్మిక సమన్వయకర్త కె.భాస్కర్ ప్రసాద్, కలువ లపల్లి రాంబాబు శర్మ, ఉష గ్రూప్ సంస్థల చైర్మన్ వీవీ బాలకృష్ణా రావు, కొట్టు మధు వెంకటరావు, కేకే గుప్త, బడేటి రేణుక, పయిడేటి రామారావు, చలసాని రాధా కృష్ణ, సోడిశెట్టి శాంత కుమార్ పాల్గొన్నారు.